క్లుప్తంగా

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

కొండమల్లేపల్లి : నూతనంగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన వారు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సర్దార్ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాసు పుస్తకం జీరాక్స్, అకౌంట్ బుక్ జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్ ఒక పాస్ ఫొటోతో రైతు వేదికలో వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తబ్లిగీ జమాత్‌కు నిధుల విడుదలపై హర్షం

మిర్యాలగూడ : 2024 జనవరి 6,7,8 తేదీల్లో వికారాబాద్ జిల్లాలోని పరిగిలో నిర్వహించే రాష్ట్ర తబ్లిగీజమాత్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముఫ్తీ ఉమర్‌ఖాస్మీ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జమాత్ నడుపుకునేందుకు మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమానికి సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం రూ.2,45,93,847 నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ముస్లింల కోసం నిధులు విడుదల చేయడం సీఎం రేవంత్‌రెడ్డి లౌకిక వాదానికి నిదర్శనమన్నారు. గతంలో నిధులు విడుదల చేసిన సంఘటనలు లేవని జాతీయతతో సంబంధం లేకుండా ప్రజలకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. హర్షం ప్రకటించిన వారిలో హఫీజ్ రఫీక్‌ఖాన్, హఫీజ్ ఇంతియాజ్‌ఖాన్, ఫజల్, నాయబ్, నజీర్, యునస్, అకీబ్ తదితరులు ఉన్నారు.

మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నేతలు

హాలియా : సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా జైవీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిస్తే సూర్యాపేట జిల్లాలోని ఎర్రవరం బాల ఉగ్ర నరసింహ దేవాలయానికి వస్తామని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నాయకులు మజ్జిగపు అశోక్‌రెడ్డి, తక్కెళ్లపల్లి సైదులు ఆధ్వర్యంలో 30మంది మహిళలు, నాయకులంతా కలిసి ఎర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, రంజిత్, సత్యనారాయణ, నగేష్, మధుసూదన్, కోటేష్, శ్రీనయ్య, లింగయ్య, నరేష్, మహేష్, రాంబాబు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

నిడమనూరు: ఇసుకను అక్రమంగా రవాణా రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోపాలరావు శుక్రవారం తెలిపారు. అనుముల మండలం పులిమామిడి నుంచి ఇసుకను నిడమనూరు మండలం మీదుగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను వేంపాడ్ స్టేజీ వద్ద పట్టుకున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేవామని ఎస్‌ఐ వివరించారు.

ఎరుకలకు సబ్సిడీ రుణాలివ్వాలి

నల్లగొండ టూటౌన్: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ఎరుకల కులస్తులకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఉపాధి కల్పించాలని గిరిజన ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో ఎరుకల కులస్తులకు అన్యాయం జరిగిందని, ఎరుకల బంధు పెట్టకుండా తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల కులస్తులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

20న దేశవ్యాప్త సమ్మె

నల్లగొండ టౌన్: మెడికల్ అండ్ సేల్స్ రెప్రెసెంటేటివ్స్ డిమాండ్ల సాధనకు ఈ నెల 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మెడికల్ అండ్ సేల్స్ రెప్రెసెంటేటివ్ యూనియన్ జిల్లా బ్రాంచ్ కార్యదర్శి రావుల రవికుమార్ కోరారు. శుక్రవారం సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమా, స్వామి, నిరంజన్, రమేష్, మహేష్, జీవన్, రాంబాబు, ముకేష్, శ్రీను, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ విద్యార్థినులకు బంగారు, వెండి పతకాలు



పతకాలు చూపుతున్న వేద, సింధు

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో బంగారు, వెండి పతకాలు సాధించారు. ఇటీవల విశాఖపట్టణంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఖేలో ఇండియా పోటీల్లో మండల కేంద్రానికి చెందిన పంతంగి లక్ష్మీపతి కుమార్తె వేద బంగారు పతకం, కట్కూరు వెంకటేష్‌గౌడ్ కుమార్తె సింధు వెండి పతకం సాధించగా శుక్రవారం వారికి పతకాలు అందచేశారు. బంగారు, వెండి పతకాలు సాధించడం పట్ల పలువురు వారిని అభినందించారు.

అపరిశుభ్రంగా డాక్టర్స్ కాలనీ

- రోడ్లపై పారుతున్న మురుగు
- రహదారుల వెంట ఆస్పత్రుల వ్యర్థాలు
- దుర్వాసనతో ప్రజలు, రోగుల ఇక్కట్లు



డ్రెయినేజీ నుంచి రోడ్డుపైకి వస్తున్న మురుగు, వీధిలో పడేసిన చెత్తాచెదారం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో ప్రతి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాక్టర్స్ కాలనీ ఒకటి. కాలనీలోని ప్రైవేట్ ఆస్పత్రులకు పట్టణం నుంచే కాకుండా పరిసర ప్రాంత ప్రజలు భారీగా వస్తుంటారు. అసలే అనారోగ్యంతో వచ్చే రోగులకు డాక్టర్స్ కాలనీలో చెత్తాచెదారం, రోడ్లపై పారుతున్న మురుగు దర్శనమిస్తున్నాయి. దీంతో కాలనీలో అడుగుపెడితే ఉన్న రోగం ఇంకా పెరుగుతుందేమోనని అక్కడికి వచ్చే రోగులతో పాటు పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది.

రెండు నెలలుగా ఇబ్బందులు

కాలనీలో ఉన్న డ్రెయినేజీ నీరు రోడ్లపై రెండు నెలలుగా పారుతూనే ఉంది. దీంతో కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. ఆ కాలనీలోకి వస్తే ముక్కు మూసుకుని వెళ్తున్నామని రోగులు, వారి సహాయకులు వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజూ డ్రెయినేజీని శుభ్రం చేయకపోవడంతోనే ఈ సమస్య తలెత్తుందని ఆ కాలనీవాసులు పేర్కొంటున్నారు. రోడ్డు కింద మురుగునీరు పోయేందుకు ఏర్పాటు చేసి గూణ పూడిపోవడంతో మురుగు అంతా రోడ్డుపై పారుతుందని తక్షణమే మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

డంపింగ్ యార్డులా రోడ్లు

కాలనీలోని ఆస్పత్రుల నుంచి చెత్తను సేకరించేందుకు మున్సిపల్ ట్రాక్టర్ సకాలంలో రాకపోవడం, ఒక్కోసారి రోజుల తరబడి చెత్తను తీసుకెళ్లక పోవడంతో పలు ఆస్పత్రుల నుంచి వచ్చే చెత్తను కాలనీలో రోడ్లపైనే పోస్తున్నారు. దీంతో ఆ ప్రాతం డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తుంది. దీంతో ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా కాలనీలోని పలు ల్యాబ్‌ల నుంచి వ్యర్థాలు, బ్లడ్ ట్యూబ్‌లు, నీడిల్స్ వంటి ఉపయోగించిన సిరంజీలు రోడ్డుపై దర్శనమిస్తున్నాయి. దీంతో కాలనీలో నడిచి వెళ్లే వారికి గుచ్చుకున్న సంఘటనలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఒక్కోసారి ఉపయోగించిన నిడిల్స్‌ను నిర్లక్ష్యంగా చెత్తలో పారబోస్తే అవి గుచ్చుకుని జబ్బులు వచ్చే అవకాశం ఉన్నాయి. అయినా పలువురు నిర్లక్ష్యంగా వాటిని రోడ్లపైనే వేస్తున్నారు. దీంతో డాక్టర్స్ కాలనీకి వస్తే రోగాలు పోతాయనుకుంటే కొత్త రోగాలు వస్తాయేమోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్లపై ఉపయోగించిన సిరంజీలు, నిడిల్స్ వేసే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ నీరు రోడ్లపై పారకుండా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీల్లో పూడిక తీయాలి



“ డాక్టర్స్ కాలనీలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. రోడ్డుపైనే మురుగు పారుతుంది. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. కాలనీలోకి వెళ్లాలంటే ముక్కు మూసుకుని పోతున్నాం. డ్రెయినేజీ పూడికను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో మురుగు నేరుగా రోడ్డుపైకి వస్తుంది. అధికారులు స్పందించి డాక్టర్స్ కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలి.

– బచ్చు వేణు, మిర్యాలగూడ

ఎమ్మెల్యేగా బీఎల్‌ఆర్ ప్రమాణ స్వీకారం



స్పీకర్ ఎదుట ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి. చిత్రంలో మంత్రులు

మిర్యాలగూడ : కాంగ్రెస్ తరఫున మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్‌ఆర్) శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. స్పీకర్ ఛాంబర్‌లో గడ్డం ప్రసాద్ సమక్షంలో బీఎల్‌ఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. బీఎల్‌ఆర్ మాతృ వియోగం కారణంగా కొంత ఆలస్యంగా ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు బీఎల్‌ఆర్ భార్య మాధవి, కౌన్సిలర్ మహమ్మద్ జాని ఉన్నారు.

పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన

మిర్యాలగూడ : పంట పొలాల్లో పురుగు మందుల వాడకంపై రైతులకు విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలోని రైతులకు పురుగు మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల నుంచే మందులు కొనుగోలు చేయాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. కొనుగోలు చేసిన తరువాత రశీదులు తీసుకోవాలని, మందులను వాడేటప్పుడు దాని లేబుల్‌ను పూర్తిగా చదివాలన్నారు. సమావేశంలో కెంపెనీ సీనియర్ మేనేజర్ ఎస్.సత్యనారాయణ, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖ మమత అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలగడప గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బేటీ బచావో–బేటీ పడావో' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో బాలికలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, బాలికల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాయన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలోకి వెళ్లాలన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలికలకు 18ఏళ్లు నిండిన తరువాతనే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలను చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బాలికలను వేధిస్తే 1098 నంబరుకు నేరుగా ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, నజీమాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, రమాదేవి, అంజయ్య, దయాకర్, అంగన్‌వాడీ టీచర్లు సైదాబీ, అరుణ, మణెమ్మ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం



పూర్తిగా దగ్ధమైన గుడిసె

త్రిపురారం : మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు గుడిసెకు మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు వివరాల ప్రకారం .. మండల కేంద్రంలోని దుబ్బ మీద అవిరెండ్ల అశోక్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే కూలి పనులకు వెళ్లిన తరువాత గుడిసెకు నిప్పు అంటుకోవడంతో స్థానికులు గమనించి మంటల ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని మంటలు ఆర్పారు. అయితే గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ లీక్ అవ్వడంతోనే గుడిసెకు మంటలు అంటుకొని ఉంటాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌ఐ సైదులు పంచనామా నిర్వహించి రూ.80 వేల ఆస్తి నష్టం జరిగినట్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి తక్షణ ఆర్థిక సాయం కింద రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కూలి పనులు చేసుకునే తమకు గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయి రోడ్డున పడ్డామని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు



బంగారిగడ్డలో ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు



ఇళ్లపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన అధికారులు

అడవిదేవులపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ఉల్సాయిపాలెంలో కొంతమంది ఆక్రమించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి సురేష్‌కుమార్, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, ఎస్‌ఐ హరిబాబులు ఆ డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించి ఆక్రమించిన వారిని ఖాళీ చేయించారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరూ ఇళ్లను ఆక్రమించకుండా ఉండేందుకు రెవెన్యూ అధికారులు గోడలపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వారి వెంట ఆర్‌ఐ ఠాగూర్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శులు వాసుదేవారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి



సర్దార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా : దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు మరువలేనివని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పల్‌రెడ్డి నిర్మల తెలిపారు. మండలంలోని చల్మారెడ్డిగూడెం హైస్కూల్‌లో సర్దార్ వల్లభాయ్‌పటేల్ 73వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత తొలి ఉపప్రధాని, తొలి హోం శాఖ మంత్రి అయిన పటేల్ దేశ స్వాతంత్ర్య సాధన కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు. భారతదేశంలో 550 సంస్థానాలను విలీనం చేసిన ఘనత పటేల్‌కే దక్కిందన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికి మర్చిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులురావు గౌతమ్, తుమ్మ కొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునిత, గారపాటి శ్యామలాదేవి, తీగల మల్లిఖార్జున్, కోరేపాక చంద్రకళ తదితరులు ఉన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈ నెల 21న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్‌మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండలో చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి



తాటికోల్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని తహసీల్దార్ సంతోష్‌కిరణ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకట్‌తండా, సభావత్‌తండా, పాత్లావత్ తండా, వైదోనివంపు, తాటికోల్ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ శర్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్‌లు, వంటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయనునున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది,తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పుపై సమావేశం

మిర్యాలగూడ : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులతోపాటు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ గణేష్, మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్‌రావు, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఆయా పార్టీల మండల, పట్టణ అధ్యక్షులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

అడవిదేవులపల్లి : రాన్నున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ సురేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉంటే ఓటర్లకు ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు అవసరానికి అనుగుణంగా గ్రామాల్లోకి పోలింగ్ కేంద్రాన్ని మార్చనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలోని చాంప్లాతండాలో రెండు బూత్‌లుండగా ఒక బూత్‌ను గోన్యతండాకు, ఉల్సాయిపాలెంలో రెండు బూత్‌లుండగా ఒక పోలింగ్ కేంద్రాన్ని ఇందిరానగర్‌కు, బంగారికుంటతండాలో రెండు పోలింగ్ బూత్‌లు ఉండగా ఒక బూత్‌ను చింతచెట్టుతండాకు, అడవిదేవులపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు బూత్‌లు ఉండగా రెండింటిని ప్రాథమిక పాఠశాలలోకి మార్చడానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మహ్మద్‌షరీఫ్, ఆర్‌ఐ రామకృష్ణలతో పాటు కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలో తహసిల్దార్ కృష్ణయ్య శుక్రవారం పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బూత్‌లు ఓటర్లకు సరిపడా ఉన్నాయా లేదా, లేకుంటే కొత్తగా ఏర్పాటు చేసే వాటి వివరాలు సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రీ యజ్ఞ మహోత్సవం



దేవాలయంలో కలశ పూజను నిర్వహిస్తున్న గురుస్వాములు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆంజనేయస్వామి గురుస్వాముల గాయత్రీ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వాములు పట్టణంలోని ప్రధాన వీధుల్లో కలశాలతో పాటు ఆంజనేయస్వామి చిత్రపటాలతో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించి యజ్ఞ మహోత్సవంలో భాగంగా ప్రత్యేకంగా గురుస్వాములు కలశ పూజలను నిర్వహించారు. ఈ మహాయజ్ఞం హనుమాన్ పీఠాధిపతులు జయరాం, హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయపోలు మురళిశర్మ, దత్తు, హనుమాన్ శక్తి జాగరణ సమితి పట్టణ అధ్యక్షులు పతాని కృష్ణ నేతృత్వంలో ఆఖండ దీపారాధన, గణపతి పూజ, కలశ మహోత్సవంలో భాగంగా మహా యజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవర్ధన శరణ్యాచార్యులు, గోవర్ధన శ్రీ రామాచార్యులు, కృష్ణప్రసాద్ చార్యులు, కార్యక్రమ నిర్వహాకులు జయరాజు, రంగా, చిన్న, కృష్టారెడ్డి, విజయ్, శ్రీనివాస్, ముత్యాలు, రాజు, జయరాజు, దశరద, సతీష్‌కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

నిడమనూరు: ఆలయానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లిన మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన నిడమనూరు మండల పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన మల్లోజు రత్నమ్మ కూతురు ఉప్పగుంతల రేణుకకు నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్‌కు చెందిన యువకుడితో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పిల్లలు లేకపోవడంతో దంపతుల గొడవలు జరిగి మూడేళ్ల క్రితం రేణుక తల్లివద్దకు వచ్చేసింది. అప్పటి నుంచి ఇక్కడే ఉంటోంది. ఈ నెల 12న రేణుక మండలంలోని కోటమైసమ్మగుడి వద్దకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. రేణుక తల్లి రత్నమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఐ.గోపాల్‌రావు తెలిపారు.

18న మహాపడి పూజ

దేవరకొండ : పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 18న ద్వితీయ మహాపడి పూజా మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. చిలువేరు చంద్రమౌళీ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పడిపూజా మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిరందాసు కృష్ణయ్య, పున్న శ్రీను, పున్న గోవర్ధన్, పున్న వెంకటేశ్వర్లు, నాగరాజు, విజయలక్ష్మీ, చిలువేరు ముత్తమ్మ, భిక్షమయ్య, రాజేష్, కృష్ణ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న మాలధారులు

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



దేవరకొండ : పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న వనితా క్లబ్ సభ్యులు



పెద్దఅడిశర్లపల్లి : పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

దేవరకొండ : అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతిని శుక్రవారం దేవరకొండలో వాసవీ, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నర్సింహ మాట్లాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు నీల సంజీవ్ కుమార్, పానుగంటి మల్లయ్య, రీజియన్ చైర్మన్ లకుమారపు మల్లయ్య, బెజవాడ దివ్య,కొత్త సుబ్బారావు, కొండయ్య, శైలజ, సుకన్య, మంజుల పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామయ్య, పూరె జనార్ధన్, పరమేష, బాబు, సత్యం, గట్టు శ్రీను, పానుగంటి రామనాథం, కూర్నాల శ్రీను, దొడ్డి లక్ష్మయ్య, మల్లయ్య, సముద్రాల శేఖర్, కిశోర్, పాండు, కోటి, సతీష్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు సాగుచేయాలి



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ

మాడుగులపల్లి : యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సైదానాయక్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆరుతడి పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పెసర, మొక్కజొన్న, ఉలవలు, నువ్వులు, వేరుశనగ, పొద్దు తిరుగుడు, కందులు, తదితర పంటలను సాగు చేస్తే లాభాలు పొందొచ్చని తెలిపారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి, స్థానికులు రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీమా చెక్కు అందజేత



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన బాణావత్ సాగర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అందజేశారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు మంజూరైన రూ. 1,48,500ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భగత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రవినాయక్, మార్కెట్ డైరెక్టర్ పాదిల శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, లాలునాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.